ANDHRA BHOOMI Phone: Editorial—74883
SECUNDERABAD ANDHRA PRADESH Office—Three Lines 72126
Reg. H. 309
ఉదయం * *
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఫ్రాంకింగ్ విలువతో	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక వెలకు	3-75	4-35	4-90
మూడు వెలలకు	11-00	13-00	14-50
అర సంవత్సరానికి	21-50	25-50	28-50
సంవత్సరానికి	42-00	50-00	56-00

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజరు
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
క్యాలమ్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 3-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 వెలలకు .. 2-00
కంటెంటు కండక్టు కోరు నోటీసులు } సెం.మీ. 4-00
కంటెంటు అంక్షోభ్యాలు } వరి ధారి అదనం
వివరాలకు : అడ్వర్టైజ్‌మెంట్ మేనేజరు,
ఆంధ్రభూమి
సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

111915

సంపుటి 8 : సంచిక 170 * సికింద్రాబాద్ 23.3.1968 శనివారం * 6 పేజీలు : 12 పైసలు

నదీజలాల సమస్య పరిష్కారానికి స్వయంగా ప్రధాన ప్రయత్నం

కేంద్ర ఇరిగేషన్ మంత్రి కె. ఎల్. రావు వెల్లడి

మహారాష్ట్ర, మైసూర్‌ల వైఖరులపై వ్యాఖ్యానించడానికి నిరాకరణ

హైదరాబాద్, మార్చి 22 (పి టి ఐ)

నదీ జలాల సమస్య కిష్టమైనది గనుక ఆ సమస్యను ప్రధాన మంత్రి స్వయంగా పరిశీలించి పరిష్కరించడం అవసరమని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడిక్కడ చెప్పారు.

శాసన సభ్యులతో పార్లమెంటులో కూడా ఇదే మాట చెప్పానని ఆయన అన్నారు.

డాక్టర్ రావు నేడు ఇక్కడకు వచ్చినపుడు విలేకరులు వెళ్ళి కలవగా నదీజలాల సమస్యకు కోర్టుకు పోవడానికి మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు గా కొన్న నిర్ణయం గురించి చెప్పడానికి ఆయన నిరాకరించారు.

కృష్ణా-గోదావరి- నర్మదా జలాల పంపిణీ సమస్యపై నేనుఏమీ మాట్లాడదలంచుకోలేదని ఇదివరకే చెప్పాను. ఇది కేంద్ర ప్రభుత్వ విధానానికి సంబంధించిన విషయమేనాని నేను వ్యక్తిగతంగా సమర్థించుకోవలసిన విషయంకాదు అని డాక్టర్ రావు అన్నారు.

కృష్ణాజలాల పంపిణీసమస్య ప్రధాన మంత్రి పరిశీలనలో ఉన్నదని ఆయన చెప్పారు.

నదీజలాల సమస్యపై కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానంపట్ల పక్షపాతం చూపుతున్నట్లు మహారాష్ట్ర శాసన సభలో మంత్రి నిన్న చేసిన ఆరోపణను విలేకరులు ఆయన దృష్టికి తీసుకురాగా "కృష్ణా గోదావరి జలాల సమస్యను ప్రధానమంత్రి పరిశీలిస్తున్నారన్నది గతి ఆ అరోపణకన్నిన మంత్రికూడా తెలిసిన విషయమే"నని డాక్టర్ రావు జవాబు చెప్పారు.

అనగా నదీజలాలసమస్యను ప్రధాని నిర్ణయానికివదలివేసినట్లు అర్థంచెప్పకూడదు అని విలేకరులు ప్రశ్నించగా సమస్యను పూర్తిగా పరిశీలించడమన్న ప్రసక్తిలేదని ఆయన ఆ జవాబు అదిక్లిష్టమైన సమస్యకుక ప్రధాని స్వయంగా పరిశీలించి పరిష్కరించడం అవసరమని డాక్టరు రావు చెప్పారు.

మహారాష్ట్ర మంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ శాసనసభలో చేసిన ఆరోపణల ఈవిషయంలో ఏమీ చెప్పరాదన్న తన విధానం నుండి వైదొలగవలసిన అగత్యమేమీలేదని డాక్టర్ రావు అన్నారు.

ఇటీ సమస్యలను పరిశీలించి పరిష్కారమార్గం సూచించవలసినది కేంద్ర ప్రభుత్వమే ఈ వివాదంలో నేను తలదూర్చదలచుకోలేదు ఇక నేను ఏదో ఒకరివట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నానే ఆరోపణకు ప్రసక్తేలేదు అని డాక్టర్ రావు చెప్పారు.

ధర్మనగర్‌లో కర్ఫ్యూ విధింపు

అగర్తలా, మార్చి 22 (పిటిఐ)

త్రిపురాలోని ధర్మనగర్‌లో కొందరు యువకులు విద్యార్థుల మధ్య ఘర్షణలు పురస్కరించుకొని అధికారులు కర్ఫ్యూ విధించారు.

అంతకుముందు పోలీసులు లాఠీఛార్జి చేశారు. బాష్పవాయువు ప్రయోగించారు.

సబ్ డివిజనల్ ఆఫీసరు మునిసిపల్ ఇళ్ళమీద జనసమూహం దాడి చేసిందని రెండు ప్రభుత్వ జీపులకు నిప్పంటించారని పోలీసులన్నారు.

ఆర్థిక ఇబ్బందులు వెంటనే తీర్చకపోతే ఉస్మానియా యూనివర్సిటీ మూసివేత

సాయంతళాశాల ప్రిన్సిపాల్ హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 22 (పి.టి.ఐ.)

ఉస్మానియా యూనివర్సిటీకి ఆర్థికంగా ఏర్పడిన క్లిష్టపరిస్థితిని వెంటనే పరిష్కరించకపోతే సమీపంలో యూనివర్సిటీని మూసివేయవలసిరావచ్చని హైదరాబాద్ సాయంతళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. వి. రాజగోపాల్ పైవిధంగా అన్నారు.

ఫీసు ఇదివరకే చాలా వెంటాడు కాబట్టి ఇంకా పెంచడం సాధ్యంకాదనీ యూనివర్సిటీ కళాశాలలో చేర్చుకునే విద్యార్థుల సంఖ్యను 1961 స్థాయికి తగ్గించడం, అధ్యాపకులు ఇతర సిబ్బంది వేతనాలు కోత పెట్టడం తప్ప ఇక వేరే మార్గం లేదని ఆయన అన్నారు.

వెంటనే చర్యగా కొనసాగితే పరిస్థితి చేయిదాటిపోతుందని ఆయన హెచ్చరించారు.

యూనివర్సిటి సాంఘిక శాస్త్ర విభాగం ఆధ్యక్షుడు ఏర్పాటైన చర్చగోష్ఠిలో పాల్గొంటూ ప్రొఫెసర్ పి.వి. రాజగోపాల్ పైవిధంగా అన్నారు.

యూనివర్సిటి చేపట్ట సభ్యుల ప్రతినిధివర్గం ఒకటి ప్రభుత్వం వద్దకు వెళ్ళి సహాయం అర్థించాలనీ, యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్, తెలంగాణా శాంతియ సమితి ఆర్థికసహాయంకోరాలనీ శ్రీ రాజగోపాల్ సూచించారు

డాక్టర్ యస్ వి. సుబ్బారావు ప్రసంగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన కోటిరూపాయల గ్రాంటు ఇంతవరకు ఇవ్వలేదనీ, సేవింగ్స్ వద్ద తమకున్న ఒకరోజు అలాగే ఉన్నదనీ యూనివర్సిటి కెక్కువ జీతాలిస్తే పదిలక్షల రూపాయల బిల్లులకాక కెక్కువ అవుతున్నదని చెప్పారు.

ప్రస్తుతం గైకొంటున్న పొదుపు చర్యల మూలంగా విద్యాప్రమాణాలు, బోధనా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని. పరిస్థితి ఇదేవిధంగా కొనసాగితే మరింత అధ్వాన్నంగా తయారవుతుందని ఆయన హెచ్చరించారు.

యూనివర్సిటికి వెంటనే ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వానికి శాసన మండలి అధ్యక్షుడు రాఘుశారి విజ్ఞప్తి చేశారు.

బొంబాయిలో రేషనింగ్ రద్దుచేసేయోచనలేదు

రాజ్యసభలో మంత్రి షిండే ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 22 (పి టి.ఐ.)

కలకత్తా, బొంబాయి నగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్ పద్ధతిలో ప్రతిపాదన ఏదీ లేదని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే రాజ్యసభలో చెప్పారు.

ఇంతవరకు బొమ్మాయిలో అమలుచేసే చట్టబద్ధమైన రేషనింగ్‌ను తొలగించరని మంత్రి చెప్పారు.

కేంద్రపాలిత ప్రభుత్వాలు మొత్తం 30లక్షల టన్నుల ఆహార ధాన్యాలు నిల్వచేయాలని ప్రతిపాదించినట్లు ఆయన చెప్పారు.

గతవారం రోజులుగా ఆహారధాన్యాల ధరలు తగ్గుముఖం పడుతున్నాయని మంత్రి అన్నారు.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి కె. ఎల్. రావు వెల్లడి

మహారాష్ట్ర, మైసూర్‌ల వైఖరులపై వ్యాఖ్యానించడానికి నిరాకరణ

హైదరాబాద్, మార్చి 22 (పి టి ఐ)

నదీ జలాల సమస్య కిష్టమైనది గనుక ఆ సమస్యను ప్రధాన మంత్రి స్వయంగా పరిశీలించి పరిష్కరించడం అవసరమని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడిక్కడ చెప్పారు

శాసన సభ్యులతో పార్లమెంటులో కూడా ఇదే మాట చెప్పానని ఆయన అన్నారు.

డాక్టర్ రావు నేడు ఇక్కడకు వచ్చినపుడు విలేకరులు వెళ్ళి కలవగా నదీజలాల సమస్యకు కోర్టుకు పోవడానికి మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు గా కొన్న నిర్ణయం గురించి చెప్పడానికి ఆయన నిరాకరించారు.

కృష్ణా-గోదావరి- నర్మదా జలాల పంపిణీ సమస్యపై నేనుఏమీ మాట్లాడదలంచుకోలేదని ఇదివరకే చెప్పాను. ఇది కేంద్ర ప్రభుత్వ విధానానికి సంబంధించిన విషయమేనాని నేను వ్యక్తిగతంగా సమర్థించుకోవలసిన విషయంకాదు అని డాక్టర్ రావు అన్నారు.

కృష్ణాజలాల పంపిణీసమస్య ప్రధాన మంత్రి పరిశీలనలో ఉన్నదని ఆయన చెప్పారు.

నదీజలాల సమస్యపై కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానంపట్ల పక్షపాతం చూపుతున్నట్లు మహారాష్ట్ర శాసన సభలో మంత్రి నిన్న చేసిన ఆరోపణను విలేకరులు ఆయన దృష్టికి తీసుకురాగా "కృష్ణా గోదావరి జలాల సమస్యను ప్రధానమంత్రి పరిశీలిస్తున్నారన్నది గతి ఆ అరోపణకన్నిన మంత్రికూడా తెలిసిన విషయమే"నని డాక్టర్ రావు జవాబు చెప్పారు.

అనగా నదీజలాలసమస్యను ప్రధాని నిర్ణయానికివదలివేసినట్లు అర్థంచెప్పకూడదు అని విలేకరులు ప్రశ్నించగా సమస్యను పూర్తిగా పరిశీలించడమన్న ప్రసక్తిలేదని ఆయన ఆ జవాబు అదిక్లిష్టమైన సమస్యకుక ప్రధాని స్వయంగా పరిశీలించి పరిష్కరించడం అవసరమని డాక్టరు రావు చెప్పారు.

మహారాష్ట్ర మంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ శాసనసభలో చేసిన ఆరోపణల ఈవిషయంలో ఏమీ చెప్పరాదన్న తన విధానం నుండి వైదొలగవలసిన అగత్యమేమీలేదని డాక్టర్ రావు అన్నారు.

ఇటీ సమస్యలను పరిశీలించి పరిష్కారమార్గం సూచించవలసినది కేంద్ర ప్రభుత్వమే ఈ వివాదంలో నేను తలదూర్చదలచుకోలేదు ఇక నేను ఏదో ఒకరివట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నానే ఆరోపణకు ప్రసక్తేలేదు అని డాక్టర్ రావు చెప్పారు.

గెట్టుగడ్డ పరిసర ప్రాంతాలకు నీటి సరఫరా ఆవశ్యకత

అసెంబ్లీలో పరోజినిదేవి సావధాన తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22

సికింద్రాబాద్ పాలిమేరలలోని మెట్టుగడ్డ ప్రతకస్థుకుంటకు లాలాగూడా ప్రాంతంలో ప్రజలు మంచినీళ్లుకూడా దొరకక బాధాయాతనలు పడుతున్నారని కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి పరోజినిదేవి నేడు అసెంబ్లీలో చెప్పారు.

అసెంబ్లీలో సావధాన తీర్మానంపై మాట్లాడుతూ ఆమె నరకప్రమైన దరలకు ఆహారపదార్థాలు సరఫరా చేయడంలో ప్రభుత్వం ఎలాగూవిఫలమైనదని కనీసం మంచినీళ్ళయినా సరఫరాచేయగూడదా అని ఆమె ప్రశ్నించారు.

ఏప్రిల్ నెలాఖరులోగా ఆ ప్రాంత ప్రజలకు మంచినీళ్లు సరఫరా చేయాలని ఆమె హెచ్చరించారు.

ఆర్థికపరిస్థితి క్లిష్టంగా ఉన్నందున ఆ ప్రాంతాలకు నీటిగొట్టాలు వేయలేదని మంత్రి శ్రీ చెరుకు రామయ్యయుడు చెప్పారు.

చాక్లెట్ల మీదకాదు: కానే సోమతమీదేపన్ను

మొరార్జీ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 22 (పి టి ఐ)

చాక్లెట్లు, మిఠాయిలమీద పన్నుల భారం పడవేయవద్దని కోరుతూ పిల్లలు ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయికి ఒక వినతి పత్రం సమర్పించుకున్నారు.

"మేము పిల్లల్నేం ఇబ్బంది పెట్టలేదే దబను మంది పిల్లలు బాగోత్తరం ప్రజాగారు. అసలు వారికేత కొందరు ఇలా ప్రాయిందారు" అని శ్రీ మొరార్జీ విన్న రాజ్యసభలో అన్నారు.

"పన్ను వేసాం వేయకున్నా పిల్లలకు చాక్లెట్లు కొని ఇవ్వగల స్థోమత ఉన్నవారే ఇలా వ్రాశారు"

"తమ పిల్లలకు చాక్లెట్లు కొనిబెట్టే స్థోమత తనిబారికి ఇబ్బంది కలిగించే పన్ను లేదు"-అని శ్రీ మొరార్జీ అన్నారు.

నాగార్జున కొండపై అశ్వాలు పవతిగృహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ఈ నెల 16వ తేదీన ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం

కొత్తగూడెం ఎన్నోర్ విద్యుచ్ఛక్తి పథకాల విస్తరణ సాధ్యాసాధ్యత

దక్షిణ మండల అధికారుల సమావేశంలో డాక్టర్ కె. ఎల్. రావు వివరణ

హైదరాబాద్, మార్చి 22 (పి టి ఐ)

దక్షిణ మండలంలో ప్రస్తుత అవసరాలకు తగినంత విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసుకుంటున్నప్పటికీ 1970-71 సంవత్సరం నాటికి మన దేశపు జాలుగుపందల మెగావాట విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడుతుందని కాబట్టి కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడిక్కడ చెప్పారు

ఆ కొరతను పూడికగానై నాగార్జున సాగర్ వద్ద 110 మెగావాట్ల విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని, కొత్తగూడెం వద్ద 110 మెగావాట్ల కేంద్రాన్ని త్వరలో పని ప్రారంభించేటట్టుచేయడం ముఖ్యావసరమని డాక్టర్ రావు అన్నారు. ఈ పథకాలకు సంబంధించిన పనులను సత్వరంగా పూర్తి చేయడానికి తగిన పద్ధతులను అవ్వేషించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు.

దక్షిణ రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు, రాష్ట్ర ప్రభుత్వాల కార్యదర్శుల సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర మంత్రి పై విధంగా చెప్పారు

కాలువ ప్రణాళికాంతానికి అనగా 1978-74 సంవత్సరంనాటి దక్షిణ మండలం మొత్తంమీద పదిలక్షలకిలోవాట్ల విద్యుచ్ఛక్తి కొరత ఉంటుందని అంచనాలమేరకు తెలుస్తున్నదనీ; అందువల్ల అదనంగా 18 లక్షల కిలోవాట విద్యుదుత్పాదనకు అవసరమైన పథకాలను వెంటనే రూపొందించుకోవాలని డాక్టర్ రావు సూచించారు.

ఈ సందర్భంలో చెప్పిన దగినట్టుగా పథకాలను ఉదాహరణలుగా పేర్కొంటూ కాలువ మెగావాట ఉత్పత్తి కర్మాగారాన్ని ఏర్పాటు చేయడం, కొత్తగూడెం వద్ద పనులు పూర్తయిన తర్వాత 110 మెగావాట విద్యుత్కేంద్రం స్థాపన, పాండిచేరి, పైకారాలవద్ద మొత్తం 600 మెగావాట్ల ఉత్పాదక శక్తితోకూడిన జలవిద్యుత్ కేంద్రాలను నిర్మించవచ్చునని డాక్టర్ రావు చెప్పారు.

కాలువ ప్రణాళికాకాలంలో అదనంగా ఉత్పత్తిచేసే విద్యుచ్ఛక్తికూడా సరఫరాచేయడానికి తగినవిధంగా దక్షిణ మండలంలోని విద్యుత్ సరఫరా వ్యవస్థలను అభివృద్ధిపరుచుకోవలసి వున్నదని ఆయన చెప్పారు గడిచిన మండలంలోని వివిధ రాష్ట్రాలలో 220 కె.వి. లైన్లు 1,600 కిలోమీటర్లు నిడివిని 110/132 కె.వి. లైన్లు 1,900 కిలోమీటర్ల నిడివిని నిర్మించుకోవడం అవసరం కాగలదని అన్నారు.

గ్రామీణ పారిశ్రామికాభివృద్ధికరణకు సంబంధించి దేశంలోని ఇతర ప్రాంతాలకంటే దక్షిణమండలం పురోగతి సాధించినదని కేంద్రమంత్రి చెప్పారు. దక్షిణ మండలంలో 26 శాతం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా సౌకర్యం ఏర్పడి ఉన్నది. దక్షిణ మండలంలో కూడా మద్రాసు, కేరళరాష్ట్రాలు ఈ విషయంలో చాలా ముందడుగు వేసాయనీ ఆంధ్రప్రదేశ్ మైసూరు పశ్చిమ కృషి జరపాలని ఆయన అన్నారు.

డాక్టర్ కె.ఎల్. రావు అనంతరం పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకటరావు ప్రసంగిస్తూ ఈ ప్రాంతంలో, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో, విద్యుచ్ఛక్తిని విరివిగా వినియోగించవలసిన అవసరం గురించి విద్యుదుత్పాదన లో ఖర్చు తగ్గించవలసిన అవసరం గురించి వివరించారు. ఆంధ్ర రాష్ట్ర విద్యుత్ సరఫరా మార్గాలను యేర్పాటు చేయటానికి రాష్ట్ర పరిశ్రమలకు కాకుండా ఇతర విధంగా కేంద్ర ప్రభుత్వం పనులు చేపట్టినందుకు ఆరిక సహాయం అందజేసే విషయాన్ని పరిశ్రమల సంఘం ఆమోదిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

1973-74 లో విద్యుచ్ఛక్తి విషయంలో యేర్పడబోయేటట్టు కనిపించేదుకు ఈ ప్రాంతంలో ప్రారంభించవలసిన ప్రాజెక్టులను గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఆంధ్ర రాష్ట్ర లేదా ఆంధ్ర ప్రాంత విద్యుత్ సరఫరా మార్గాలను యేర్పాటు చేయటానికి రాష్ట్ర పరిశ్రమలకు కాకుండా ఇతర సంస్థలకు అనుమతి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర పరిశ్రమలకు ఉద్దేశించి కాకుండా ఇతర పరిశ్రమలకూర్చుండే నిధులనుంచి ఈ ప్రాజెక్టుకు డబ్బు సమకూర్చాలనే సూచనకూడా దీనిలో ఆమోదించటం జరిగింది

గ్రామాలకు విద్యుదీకరణకు నిధులను రాష్ట్ర పరిశ్రమలకుగాను ఉద్దేశించిన డబ్బునుంచి కాకుండా ఇతర రాష్ట్ర సమకూర్చాలని ఈ సమావేశంలో సిఫారసు చేయబడింది

ఒక రాష్ట్ర మరో రాష్ట్రానికి విద్యుచ్ఛక్తిని విక్రయించే విషయంలో నిటిపారుదల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకే యేర్పాటు చేయబడిన నియమం చేసిన సిఫారసులను అమలుపరిచేటట్లు అభివృద్ధి యానికి అందరూ ఎదురుచూడాలి అంతర్ రాష్ట్ర విద్యుత్ సరఫరాకు సంబంధించి ఖర్చును నిర్ణయించేటప్పుడు ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయాన్ని వివరంగా పరిశీలించాలని కూడా నిర్ణయించబడింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ పి నరసింహారావు, కేరళరాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ ఆర్ పి. బాయర్ సమావేశానికి హాజరయ్యారు.

"సతీ అరుంధతి" చిత్ర నిషేధం

నిలుపుదలకు సేడు తర్కు

హైదరాబాద్, మార్చి 22

కె. ఎ. విశ్వనాథ్ దర్శకత్వంలో "సతీ అరుంధతి" చిత్ర ప్రదర్శనను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు సే ఉత్తర్వు జారీ చేసింది

హరిజనులకు కాకాకరమైన రీతిలో బాస్తవాలను చిత్రీకరించారంటూ కొందరు హరిజన శాసన సభ్యులు ఫిర్యాదు చేయగా ఈ చిత్ర ప్రదర్శనను నిషేధిస్తూ ప్రభుత్వం విన్న ఉత్తర్వులు జారీచేసిన విషయం పాఠకులకు విదితమే

ప్రభుత్వ ఉత్తర్వు కేవలం రాజకీయ కారణాలపై జారీ చేయబడినదని అందువల్ల చిత్రప్రదర్శన నిషేధన ఉత్తర్వు అన్యాయమనీ, చట్టవిరుద్ధమనీ విద్యాశాఖ మంత్రి హోదాలో అంగీకరించిన తర్వాత కాకాకరమైన ఉత్తర్వు జారీ చేసారు. ఈ చిత్రం గత మూడు వారాలుగా రాష్ట్రంలోని అన్ని కేంద్రాలలో ప్రదర్శింపబడుతున్నది. శాంతిభద్రతలకు ఎక్కడా భంగం వాటిల్లలేదు. అరుంధతి జన్మ వృత్తాంతానికి సంబంధించి అనేక గాథలు ప్రచారంలో ఉన్నాయి. అందువల్ల యీచిత్రం యీ విధంగా నిర్మించడంలో పక్షపాతాలను చూపించడం తమ ఉద్దేశ్యం కాదని నిర్మాతలు వారించారు.

పౌరాణికంగాచూసే దృష్టితో చూపినట్లు అవుతుంది గౌతమమునికు కోపం వస్తుంది. ఈ హరిజన శాసన సభ్యులు చెప్పేటట్టు మాతంగమునికుమార్తెగాదు. ఆమె నిజానికి అందువల్ల సభ్యులు యీ ఉత్తర్వును రాజకీయ కారణాలతో జారీచేసినదని స్పష్టమౌతున్నదని సంబంధంలో వాదించారు. స్వాతంత్ర్యం వచ్చినతరువాత నిషేధించబడిన తొలి తెలుగుచిత్రం "అరుంధతి" 1940లో అప్పటి మద్రాసు ప్రభుత్వం "రైతుబిడ" చిత్రాన్ని నిషేధించినది.

గుడ్స్ రైలు పట్టాలు తప్పిన సంఘటన

ఇడోర్, మార్చి 22 (యు.ఎన్.ఐ.)

రతాం ఖాణ్డ్వా మీటర్ గేజ్ లైన్‌లో సుమారుగా - లల్వాడ స్టేషన్ మధ్య ఖాణ్డ్వా వెడుతున్న గుడ్స్ బండి నిన్న పట్టాలు తప్పి పోవటం వలన అంతరాయం ఏర్పడినది. బ్యాగన్లు పట్టాలు తప్పి పడిపోయినవి. తిరిగి సమావేశమైనది.

చెక్ అధ్యక్షుడు నొవోట్నీ రాజీనామా

ప్రాగ్, మార్చి 22 (ఎ.ఎఫ్.పి)

చెకోస్లోవేకియా అధ్యక్షుడు నొవోట్నీ నేడు తమ పదవికి రాజీనామా చేసారు.

ఆయన స్థానే అధ్యక్షుడుగా ఇడ్రిక్ స్మర్‌లో ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తున్నది.

బీహార్ ముఖ్యమంత్రిగా పళ్వనే శాస్త్రి ప్రమాణ స్వీకారం

పాట్నా, మార్చి 22 (యు ఎన్ ఐ)

శ్రీ భోలాసింగ్ పళ్వనే శాస్త్రి బీహార్ నూతన ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

బీహార్ కాంగ్రెస్ లోకతంత్ర దళ్‌లో శ్రీ శాస్త్రి సహచరులుగా ఉన్న శ్రీ రామ్ లఖన్ కృష్ణ కాయస్థ్, రామేశ్వర్ ప్రసాద్ సింగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు

గవర్నర్ శ్రీ నిత్యానందకము గోఖలే ఉదయం ఈ ముగ్గురిచేత పదవీ ప్రమాణాలు స్వీకరించి తేశారు.

జడ్జీలనియామకం కోరు

న్యూఢిల్లీ, మార్చి 22

డాక్టర్ పి లేలి అన్నారు. ఉపాధ్యాయులు లేని బడుల గురించి విద్యాశాఖ, జడ్జీలేని న్యాయస్థానం గురించి న్యాయశాఖ తెలియనట్టిదని. ఢిల్లీలోని తీవ్ర హజారీ కోర్టులో పారిశ్రామిక న్యాయస్థానంజడ్జీ రిక్తత రైతులకు నష్టంగా అయింది. ఇంతవరకు కొత్తజడ్జీ నియామకం చేయలేదు.

అలహాబాదులో ఇద్దరికి కత్తిపోట్లు

అలహాబాద్, మార్చి 22 (పి.టి.ఐ)

నిన్న లోల్గాబాద్ పోలీసు పరిధులు ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులకు తిరోటు గాయాలతో అస్పత్రిలో చేర్చారు. ఈ ప్రాంతంలో పరిస్థితి అదుపులోకివస్తున్నదని పోలీసులు చెపుతున్నారు.

సరిహద్దులో పెక్ చైనా సైనికుల్ స్థావరాలు

పరిస్థితి మైన సూచనలు

న్యూఢిల్లీ, మార్చి 22 (యు.ఎన్.ఐ)

ఉత్తర సరిహద్దులో అటు పాకిస్తాన్ వైపు బ్యాంకులు పర్వతాలు యుద్ధసన్నద్ధ స్థితిలో ఉండటం, ఇటు చైనాలోని సైనిక స్థావరాల సంఖ్య పెంచుకోవడం మన సైనిక బలంకూడా పెంచుకోవలసిన అవసరం ఏర్పడినదని అందువల్ల రక్షణవ్యయం పెంచకతప్పలేదని 1967-68 సంవత్సరపు రక్షణశాఖ వార్షిక నివేదికలో పేర్కొన్నారు

ఈ నివేదిక ప్రకారం నేడు పార్లమెంటు సభ్యులకు పంచిపెట్టారు.

చైనా అణ్వాయుధ తయారీ కార్యక్రమం శీఘ్రగతిన కొనసాగుతున్నదనీ ఇది ఆందోళన కరమైన అంశమనీ నివేదికలో పేర్కొన్నారు.

జార్డాన్ ఫిర్యాదుపై భద్రతామండలి చర్చ కొనసాగింపు

న్యూయార్క్, మార్చి 22 (యు.ఎన్.ఐ)

జూలైలో జరిపిన దాడికై జోర్డాన్ ఫిర్యాదుపై పునఃపరిశీలనకొనసాగిస్తూ భద్రతామండలి నేడు చర్చ కొనసాగించింది.

భూమిశిస్తు రద్దు చేయాలన్న తీర్మానం కౌన్సిల్‌లో త్రోసివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22

ప్రస్తుత భూమిశిస్తు పద్ధతిని రద్దు చేయాలన్న సూచనను రెవెన్యూ మంత్రి శ్రీ వి.వి. రాజు తోసిపుచ్చారు

ప్రస్తుత విధిగా భూమిశిస్తు చాలా తక్కువగా ఉన్నదని రైతులపై భారంగా లేదనీ ఆయన వాదించారు. ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి కొంత మెరుగయిన తరువాత శిస్తు మొత్తం తగ్గించే విషయం పరిశీలిస్తానని ఆయన అన్నారు

భూమిశిస్తు పద్ధతి రద్దు చేయాలని కోరుతూ మార్క్సిస్టు సభ్యుడు శ్రీ యస్.డి యస్. ప్రసాదరావు శాసన మండలి ప్రవేశపెట్టిన అనధికార తీర్మానంపై ప్రసంగిస్తూ రెవెన్యూ మంత్రి పైవిధంగా అన్నారు. ఈ తీర్మానాన్ని సభ తిరస్కరించినది.

పంచాంగం

శనివారం మార్చి 23

వ్యక్తిశ్రీ చాంద్రమాన ప్లవంగ నామసంవత్సర ఫాల్గుణ కృష్ణ దశమి రాత్రి గం. 1-38 నిండ వరకు. తదుపరి ఏకాదశి ఉత్తరాషాఢ రాత్రి గం 1-55 నిండ వరకు. తర్వాత శ్రావణం వర్జ్యం ఉదయం గం. 10-02 నిండ మరి గం. 11-37 నిండ వరకు.

దినమంతయు వర్జపాశారణముగా శుభము.

ఉదయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ పెళ్ళిళ్ళకూ. క్షౌరానికి సంబంధ విషయములకూ, వ్యాపారసంబంధ విషయములకూ శుభము.

మధ్యాహ్నం పొయంపనయములు బహిరంగ సభలకూ ప్రయాణములకూ ఉద్యోగప్రయత్నములకూ పెళ్ళిళ్ళకూ, వ్యాపారసంబంధములకూ విలువైన వస్తువులు కొనుగోలుటకూ శుభము.

వ్యాపారరంగం:- వెండి బంగారములు. స్టాకులు షేరధర హెచ్చును. మానెలు, మానెగింజలు. వ్రత్తి, జనవరి వారి యథాతథముగా మండును.

ఆంధ్రభూమి

శనివారం, 23 మార్చి 68

మనమునకు ప్రియంబును హిత-
మును బథ్యమును దథ్యము నపోహము మధురం
బును బరిమితమును నగు పలు
కొనరంగ బలుకునది ధర్మయుతముగ సభలన్."

—తిక్కన (భారతము)

దిగజారిపోతున్న విద్యా ప్రమాణాలు

మన దేశం స్వతంత్రమైన మరుక్షణం నుండి, ఏ కారణంచేతనో చెప్పలేము కాని, మన రాజకీయ నాయకులు అవకాశం చిక్కినప్పుడల్లా విద్యావిధానాన్ని సంస్కరించడానికి ప్రయత్నించడం ఒక పరంపరగా పెట్టుకున్నారు. దీనికి ఒక కారణం విద్యావంతులపట్ల వారికి ఉన్న అయిష్టత కావచ్చు అగ్రశ్రేణికి చెందిన ఒకొందరు వాయకులనో మినహాయిస్తే, రెండవ శ్రేణి ఆతర్వాత శ్రేణులకు చెందిన వాయకమ్మన్యులకు విద్యావంతులను సహించడం కూడా బాధగానే ఉంటుంది. ఇదొక మానసికశాస్త్ర. దీనికి కారణాలను ఊహించడం సాధ్యమయే పని కాదు.

కాని రెండు వాస్తవిశాంశాలను గమనించకుండా ఉండలేము ఒకటి రాజకీయ పీఠాధిపతులను పరమభక్తి ప్రపత్తులతో అరాధించడం దీనివల్ల కంటికి కనిపించకుండానే విద్యా ప్రమాణాలు దిగజారి పోతున్నాయి, రెండవది విద్యావంతునికి మేధావికి మధ్య తేడాను అధికారంలో ఉన్న వారు గ్రహించలేక పోవడం వారి దృష్టిలో చదువుకున్న ప్రతివ్యక్తి మేధావి. క్రింద లెక్క వారి ఈ అపోహను తొలగించడం సాధ్యమయ్యే పని కాదు.

మన విద్యామంత్రి శ్రీ కాసేటి వీరరాఘవులుగారు స్వయంగా విద్యావంతుడు, ఆంధ్ర విశ్వవిద్యాలయంతో ఆయనకు చిరకాలంగా సంబంధాలు ఉన్నాయి ఆయన ప్రభుత్వ విద్యావిధానాన్ని సమర్థిస్తున్నారు అంటే రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో అనుదినం జరుగుతున్న మార్పులను ఆయన బలపరుస్తున్నారన్నమాట "సెకండరీ పాఠశాలల" స్థానంలో ఇప్పుడు "జూనియర్ కళాశాలలు" అవతరించనున్నాయి నాణ్యం మార్చకుండానే సరుకు పేరు మార్చడం అంటే ఇదే పేరు మార్చినంత మాత్రాన వ్యవస్థలో మార్పురాదు.

జూనియర్ కాలేజీలన్న కొత్త పేరుతో పాత ఇంటర్మీడియెట్ తరగతిని పునః ప్రవేశపెడుతున్నారు అంటే "ప్రీయూనివర్సిటీ" "హయ్యర్ సెకండరీ" వ్యవస్థ పని చేయలేదని పరోక్షంగా అంగీకరిస్తున్నారు. కనుక లోగడ బాగా పని చేసిన పాత పద్ధతిని మళ్ళీ అవలంబిస్తున్నారు అంటే మన వ్యవహారాలను మనం నిర్వహించుకుంటున్నామని సంతృప్తి చెందడం తప్ప ఈ మార్పులవల్ల సాధించిన ప్రయోజనమేమున్నది.

విజ్ఞానశాస్త్రరంగంలో సమస్త శాఖలలో ఏదో ఒక విధంగా ఉపయోగపడే మౌలికశాస్త్రంగా గణితానికి ఎంత ప్రాముఖ్యమున్నదో సమస్త ప్రభుత్వ ప్రణాళికలలో విద్య అలాగే ముఖ్యమైనది. కాని దానికో నిర్దుష్ట విధానమంటూ లేక నానా ఒడుదుడుకులకు గ్రుంకు అవుతున్నది

మన దేశ విద్యావిధానాల గురించి సశాస్త్రీయమైన పరిశోధన ఇంతవరకు జరగలేదు మనకు ఎందరు డాక్టర్లు కావాలి ఎందరు ఇంజనీరు కావాలి. ఇతర సాంకేతిక రంగాలలో పనిచేసే వారెంత మంది కావాలి మన అభివృద్ధి వేగం ఎంత? మన ఉద్యోగావకాశాలు ఎంతగా పెరుగుతున్నాయి జాతిముందుకు సాగిపోవడానికి ఏ రంగానికి ఇతర రంగాలపై ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ ప్రశ్నలకు సమాధానం ఇచ్చేదెవరు?

మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు డాక్టర్ పటా ఇంజనీరింగ్ పటా పోలీసుకు వరకట్న సముపార్జనకు ఉపకరించేవిగా మాత్రమే ఉపయోగపడుతున్నాయి నిన్నటి దాకా ఎంత మూల్యమైనా చెల్లించి ఆ కాలేజీలలో ఒక స్థానం సంపాదించడానికి విద్యార్థులు. వారి సంరక్షకులు పడ్డ శాపత్రయం ఇంతా అంతా కాదు.

ఇప్పుడు హఠాత్తుగా పరిస్థితి మారిపోయింది వేలాది మంది ఇంజనీరు నిరుద్యోగుల్ల పోయారు డాక్టర్ ఉద్యోగావకాశాలు పన్నగిల్లాయి అయితే డాక్టర్లకు ప్రైవేట్ ప్రాక్టీసు పెట్టుకోడానికి కొంత అవకాశం ఉంటుంది. మిగతా వారి సంగతేమిటి?

అదే ఇప్పుడు రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న సమస్య ఇది ఇప్పటో పరిష్కారమయ్యే కూడా కాదు ఈ పరిస్థితిలో రాజీపడటం తప్ప మనం చేయగలిగినదేముంది?

నాగపూర్‌లో వైద్య విద్యార్థులపై లాఠీచార్జి: 100 మందికి గాయాలు

నాగపూర్, మార్చి 22 (యు ఎన్ ఐ)

నిన్న మధ్యాహ్నం పోలీసుల లాఠీచార్జి చేయడం వలిత గా నాగపూర్ వైద్యకళాశాల విద్యార్థులు సుమారు 100 మంది గురికొందరు నిబ్బందిగాయపడినట్టు జాజాగాల దినపత్రికలు తెలుపుతున్నాయి.

విద్యార్థులు కాళ్ళు చేతులు విరగడంవల్ల కొందరు పోలీసులుకూడా గాయపడ్డట్టు తెలుస్తున్నది.

40మంది విద్యార్థులను అరెస్టు చేసినట్టు పోలీసులు చెప్పారు.

ఈ ఘటన జరగడానికి వైద్యకళాశాల ఆసుపత్రిలో పని స్తంభించిపోయినది అత్యవసరావస్థ వచ్చినవ్యాధిగ్రస్తులకు చికిత్సలోసం మేయో ఆసుపత్రికి పంపారు

వైద్యకళాశాల అధ్యాపకులు అత్యవసరంగా సమ్మె వెళ్ళడం వెంటనే అన్ని పనులూ నిలిపివేసి డీన్ డాక్టర్ సి. ఎల్ పవార్ కళాశాల ఆవరణ నుండి వెళ్ళిపోయేవరకూ కొనసాగించాలని నిర్ణయించారు

నిర్బంధించిన విద్యార్థులను వేసవి కూడా నిడ దలచలేనివరకూ తాళంవేసిఉంచడానికి వ్యాయవిచారణ జరపించేవరకూ పని మానివేయాలని అనుగ్రాతి ఆవరణ లోపే ఉండే నిర్బంధి నర్సులుకూడా తీర్మానించారు.

డీన్ రాజీనామా చేయాలని లేదా అతనను సస్పెండ్ చేయాలని కోరుతూ విద్యార్థులు బయట నుండి సమ్మె చేస్తున్నారు. ఈ డీన్ తమ అవసరాలపట్ల పాటుపాటి చూపడం లేదని వారు ఆరోపిస్తున్నారు

విద్యార్థులు డీన్ ఇంటిచుట్టుముట్టి బలవంతంగా లోపల ప్రవేశించడానికి యత్నించారని అంతకు ముందు డీన్ ఆఫీసులో చొరబడి కొన్ని రికార్డులను దహనం చేసి ఫర్నిచర్ మధ్యంగంచేసినట్టారని పోలీసులు తెలుపుతున్నారు.

నగరంలో రెండురోజుల పాటు 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు జారీ చేశారు.

ద్రాక్ష పంటపై నగరంలో గోష్ఠి

హైదరాబాద్, మార్చి 22

ఆంధ్రప్రదేశ్ ద్రాక్ష ఉత్పత్తిదార్ల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ సాయంత్రం 4గ బలకు గాంధీభవన్‌లో ద్రాక్ష సాగుపై జరిగే గోష్ఠికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ మరి రామచన్ద్ర బ్రహ్మానందరెడ్డి. యీవేదర్శంలో విత్పాటయ్యే ద్రాక్ష ప్రదర్శనను ప్రారంభిస్తారు. వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహిస్తారు. మార్చి 31వ తేదీవరకు గోష్ఠి జరుగుతుంది.

నగర పోలీసుదళానికి రిక్రూట్‌మెంటు

హైదరాబాద్, మార్చి 22

నగర పోలీసు దళంలో పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు పెక్కు ఖాళీలు ఉన్నాయని అధికార ప్రకటన తెలియచేస్తున్నది. తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగ నియామకానికి అర్హత చేకూర్చే సర్టిఫికెట్లను కలిగివుండి 18-21 సంవత్సరాల మధ్యవయస్సు గలిగి నున్న యువకులు తీసుకునవచ్చు హైదరాబాదు పెటబుర్జ్‌లోని హెడ్ క్వార్టర్స్ పోలీసు డిప్యూటీ కమిషనర్ ను కలిసి వేళలలో కలుగపడుచు అభ్యర్థులు తెలుగులోగానీ ఉర్దులోగానీ రాసి తరగతివరకు చదివిన డాలి ఇంతకంటే ఉన్నత విద్యార్హతలుగల వారికి ప్రాధాన్యం యిస్తారు.

నగరంలో 82 లక్షల మేరకు ఆస్తిపన్ను వసూలు

హైదరాబాదు మార్చి 22 (ఎన్ఎస్ఎస్)

నగర సంస్థలో కార్పొరేషన్ అధికారులు కార్పొరేషన్‌కు ఆస్తిపన్నుల కింద రావలసిన మొత్తంలో రెండు లక్షలకూ పాయల వసూలు ఈ నెల 16వ తేదీ వరకు 8249 2 రూపాయలను వసూలు చేశారు.

ఇలా రావలసిన 98 8246 రూపాయల మొత్తాన్ని నెలాఖరులోగా వసూలు చేయడానికి వారు చర్యలు గైకొంటున్నారు కార్పొరేషన్‌కు రావలసిన పాత బకాయిలు కూడా వసూలు అవుతున్నట్టు తెలుస్తున్నది.

అమలాపురంలో 2 వేల బస్తాలధాన్యం నిల్వల జప్తు

కాకినాడ మార్చి 22 (పి టి ఐ)

చేతనాలోనివి కాకుండా ప్రత్యేక నిల్వలుంచి గత గురువారం నాడు అమలాపురంలో దాడిజరిపి లెక్క తేలని 80 వేల రూపాయలు విలువచేయు 2 వేలబస్తాల ధాన్యం నిల్వలను పశ్చరచుకొన్నారు.

ధాన్యం నిల్వల లెక్క తేలుపని వారిపై కాస్టులియ్యడం కాకుండా నిల్వల నిరోధన చట్టంలోని 3వ సెక్షన్ క్రింద కేసు రిజిష్టరు చేసారు.

విద్యుచ్ఛక్తి బోర్డుకు నిజాం 4 లక్షలు బాకీ

వసూలుకు కృషి జరుగుతున్నట్టు అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22

నిజామాబాదు విద్యుచ్ఛక్తి కార్మికుల కిచ్చి రావలసిన బాకీలు గల 4లక్షల రూపాయల బాకీలను వసూలు చేయడానికి విద్యుచ్ఛక్తి బోర్డు చర్యలు గైకొంటుందని నీటిపారుదల శాఖామంత్రి శ్రీ బి. రామచన్ద్రారెడ్డి నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు

నిజామాబాదు బాకీలు వసూలుచేయడంలో జాప్యం విపులమైనదన్న ఆరోపణను ముఖ్యమంత్రి ఖండించారు. నిజామాబాదు అధికారులతో విద్యుచ్ఛక్తి అధికారులు చర్చలు జరిపిన తర్వాత ఆ గనుక నుండి రావలసిన మొత్తం 4 లక్షలని నిర్ణయించారని. బిలు చెల్లించనందున గత సంవత్సరం నుండి నిజామ్ భవనాలలో కొన్నింటికి విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేశారని ఆయన చెప్పారు.

శ్రీ టి. పి. రాజన్ అడిగిన మరో ప్రశ్నకు సమాధానమిస్తూ నగర కార్పొరేషన్ నుండి రూపాయలు విద్యుచ్ఛక్తి బోర్డుకు రావలసిన 4లక్షల 20వేల రూపాయలలో మూడు లక్షలు చెల్లించారని తక్కిన మొత్తాన్ని అక్టోబర్ కింద వర్షాలు చేస్తారని అన్నారు

నగుప కృష్ణ ప్రాజెక్టు రికార్డులు

ఎగువ కృష్ణ ప్రాజెక్టు తుంగభద్ర ఎడమ కాలువ కాలూకు రికార్డుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో ఇరు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూనే ఉన్నదని శ్రీ పి హెచ్ రాజేశ్వరరావుకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి అన్నారు. 1954లోనే ఈ విషయాన్ని గురించి మెమోరాండం ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి ప్రాజెక్టుల, కొంతకాలం క్రితం మన అధికారులు బెంగళూరు, మునిరాబాద్ వెళ్ళి కొంత సమాచారం సేకరించుకువచ్చారని, అయితే ఆ రికార్డులు మాత్రం ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వానికి అందలేదని అన్నారు. ఆ రికార్డులు రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేకపోవడానికి కారణం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగినప్పుడు ఆ రికార్డులు మనిరాబాద్‌లో ఇ ఇనిరి అనిమిలో ఉండేవని పునర్ వ్యవస్థీకరణ తర్వాత అభ్యంతరం మెమోరాండానికి బదిలీ అయినదని చెప్పారు.

రామగుండం థర్మల్ ప్రాజెక్టు యంత్రాలు

శ్రీ రాజన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి కొత్తగూడెం కాపు విద్యుచ్ఛక్తి కేంద్రానికి సరఫరా చేసిన యంత్రాలంటే రామగుండం కాపు విద్యుచ్ఛక్తి కేంద్రానికి సరఫరా చేసిన యంత్రాలం ఖరీదు ఎక్కువ అని చెప్పారు. కొత్తగూడెం కు సరఫరా చేసిన యంత్రాలు 1963-1964 నాటి ధరలవి కాగా, రామగుండం యంత్రాలు 1965-66 నాటి ధరలని అని అన్నారు

రామగుండం యంత్రాలను అమెరికా సరఫరాచేయాలని ధర ఎక్కువగా ఉండటానికి కారణం కేంద్ర అని అన్నారు ప్రశ్నించగా రామగుండం ప్రాజెక్టుకు అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ సహాయం ఇచ్చినదని ఆ ఒప్పందంలో అమెరికా సరఫరా చేయాల్సిన యంత్రాలు కొనాలన్న షరతు ఉన్నదని కొత్తగూడెం ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు సహాయం ఇచ్చినదని ప్రపంచబ్యాంకు షరతులు విధించి దానితో యంత్రాలను కొన్నారని ముఖ్యమంత్రి వివరించారు.

క్రిస్టియన్ మిషనరీలు

రాష్ట్రంలో 512 క్రిస్టియన్ మిషనరీలు పనిచేస్తున్నారని వాటిలో 411 మిషనరీలకు అమెరికా, బ్రిటన్ ఫిన్లండ్ కెనడా, డెన్మార్క్ ఆదిగాగల దేశాల నుండి సహాయం అందిస్తున్నదని ముఖ్యమంత్రి వి సత్యనారాయణరాజుకు చెప్పారు

ఈ మిషనరీలు మతాంతరీకరణ చేయడం లేదా అని జనసంఘ సభ్యుడు శ్రీ ఎ. సూర్యనారాయణ ప్రశ్నించగా ముఖ్యమంత్రి మిషనరీలు చేస్తున్న పనులన్నీ మంచివేనని అనడానికి విలు లేదని అయితే ఈ యా ఆరోపణలు చేయకుండా నిర్గమమైన సంఘటనలను పేర్కొనాలని అన్నారు.

దానిపై శ్రీ పి తులసి గున్నయ్య ప్రభుత్వ విధానమే కిరస్తానీ మతవ్యాప్తికి అనుకూలంగా ఉన్నదని అనగా ముఖ్యమంత్రి పెద్దూ మతి ప్రచారానికి కృషి చేయవద్దన్నారు.

ప్రతిపక్ష నాయకునికి కేబినెట్ హోదా

ప్రతిపక్ష నాయకునికి ఊతంలేకుండా కేబినెట్ హోదా ఇచ్చే విషయంపై అఖిల భారత విస్తృత సమావేశం నివేదిక అందగానే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం గైకొనగలదని శ్రీ మాధవ రావుకు ముఖ్యమంత్రి చెప్పారు.

జనసంబంధ శాఖలో ద్రవ్యాపహరణ

జనసంబంధ శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్. శ్రీమతి కె ఈశ్వరీబాయి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ జనసంబంధ శాఖలో 12 లక్షల రూపాయల ద్రవ్యాపహరణకు బాధ్యులైన అధికారుల మీద సొమ్మును వాయిదాలలో వసూలు చేస్తున్నారని చెప్పారు ఈ ద్రవ్యాపహరణలో భాగస్థులైన అకౌంటెంట్ జనరల్ నియమాలను ఉల్లంఘించి పలాయనం చెప్పాడని అన్నారు.

లోక్‌సభలో అధికార బిలుపై చర్చ వాయిదా

ప్రతిపక్షాల ప్రయత్న విజయం

న్యూఢిల్లీ, మార్చి 22 (యు ఎన్ ఐ)

లోక్‌సభలో నిన్న జరిగిన అధికార బిలు చర్చ వాయిదా పడేటట్టుచేసి ప్రతిపక్షం పై ప్రభుత్వం జరిపిన విజయంపాలైంది

హోమ్‌శాఖలో స్టేట్ మంత్రి శ్రీ విద్యాసాగర్ గుప్తా కృతిపాదించిన పశ్చిమ బెంగాల్ రాష్ట్ర శాసనసభ (అధికారాల దత్తత) బిలులోపాటు వివరణ పట్టికను జతచేయలేదని శ్రీ శివదాస్ మిశ్ర పి ఎస్.పి., తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను స్పీకర్ అంగీకరించారు.

తరువాత పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పరిపాలన అమలుచేసే ఉత్తర్వును ఆమోదించాలని కోరుతూ ప్రతిపాదించిన తీర్మానంపై చర్చించవలసిందిగా శ్రీ శుక్ల ప్రతిపక్ష రాజకీయపక్షాలకు పిలుపునిచ్చారు.

అయితే మధ్యాహ్నం వాయిదా తర్వాత సభలో ఈ తీర్మానంపై చర్చ పారంభమైనా వెంటనే శ్రీ శుక్ల తిరిగి ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి అనుమతి కోరారు ఈ బిల్లును మొదట రాజ్యసభలో ప్రతిపాదించామని, అక్కడ ఆమోదంకూడా పొందిచినదని లోక్‌సభలో మొదట ప్రతిపాదించిన బిలుకే వివరణ పట్టిక జతచేయడం అవసరం కాని ఈ బిల్లుకు అవసరం లేదని సభా నియమాలు నిర్దేశిస్తున్నాయనిచెప్పారు.

అధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ ఈ వాదాన్ని అంగీకరించడానికి నిరాకరిస్తూ ఉదయం స్పీకర్ ఇచ్చిన రూలింగ్‌ను తాను మార్చలేనని ఈ వివరణాన్ని ఉదయమే వివరించి ఉండవలసినదని చెప్పారు.

ఆహార కార్పొరేషన్ సిబ్బంది నిరాహారదీక్ష

నగరంలో ప్రారంభం

హైదరాబాద్, మార్చి 22 (ఎన్ఎస్ఎస్)

కేంద్ర ఆహారశాఖ ఉద్యోగుల సంఘ సభ్యులు నగరంలోని ఆహార కార్పొరేషన్ రీజినల్ మేనేజర్ కార్యాలయం వద్ద నిన్న నిరాహారదీక్ష ప్రారంభించారు.

వారం రోజులపాటు కొనసాగే ఈ నిరాహారదీక్షలో ఉద్యోగులు వంతుల వారీగా పాల్గొంటారు ఈ సందర్భంలో పశ్చిమ ప్రదేశ్‌లో ఆహారశాఖ సిబ్బంది సమస్యలపై కార్యదర్శి శ్రీ కె పి యస్. శర్మ ప్రసంగిస్తూ ఆహారకార్పొరేషన్ ఆహారశాఖలలో పని చేయు ఉద్యోగులు బహుకాలంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను ఎత్తి చూపి వాటిని పరిష్కరించుకోవడానికి వారు అధికారులతో సంప్రదించడానికి ఒక కార్యక్రమం సిద్ధం చేసుకొని దానిని ఇప్పుడు అమలుపరుస్తున్నారని అన్నారు. ఆహారశాఖ సిబ్బంది తెలిపిన కొన్ని అంశాలను ఆయన వివరించారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో కూడా నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయన్నారు

విస్తృత ప్రాతిపదికపై ప్రజాస్వామ్యమైన నిరాహారదీక్షలో హైదరాబాదు యూనిట్ అధ్యక్షుడు శ్రీ వై. వి. శాస్త్రి శ్రీ యస్. రామచారి శ్రీ పి. సత్యనారాయణ, శ్రీమతి రాజకుమార్యి శ్రీమతి శాంతమ్మ పాల్గొన్నారు.

25న నగరానికి రఘురామయ్య రాక

హైదరాబాద్ మార్చి 21

కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య ఈ నెల 25వ తేదీన ఇక్కడికి వస్తున్నారు 27వ తేదీన ఢిల్లీకి తిరిగి వెళతారు

యు. పి. లో సంయుక్త దళానికు మెజారిటీకి గవర్నరుకు విజ్ఞప్తి

లక్నో, మార్చి 22 (పి టి ఐ)

ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయక దళ కార్యదర్శి శ్రీ ప్రతాప్ సింగ్ నిన్న గవర్నర్ శ్రీ బి గోపాలరెడ్డి దళానికు మెజారిటీ ఉన్న 229 మంది సభ్యుల పట్టికను సమర్పించారు.

దళంలో వివిధ పార్టీల కార్యనిర్వాహక సభ్యులు పట్టికమీద సంతకాలు చేశారని శ్రీ సింగ్ విలేకరులకు చెప్పారు.

సంయుక్త విధాయక్ దళానికు మెజారిటీ ఉందని గవర్నర్‌కు చెప్పానని ఆయన అన్నారు.

నిజామ్ మాజీ సిబ్బంది పరిహారం సమస్య

సౌహార్దం చేసుకోవాలనే సూచనకు ముఖ్యమంత్రి నిరాకరణ

ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాద్, మార్చి 22

నిజామ్‌పట్టణ లోగడ పనిచేసిన సిబ్బందికి నష్టపరిహారం ఇప్పించడానికి కృషి చేయవలసిందిగా ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతులచ్చన్న చేసిన సూచనకు ముఖ్యమంత్రి నిరాకరించారు

పరిమార్పులను నియమించి సమస్య పరిష్కారానికి యత్నించే మార్గం ఉండి ఉంటే తన్నిక జోక్యంచేసుకొని ఒప్పందం జరిగేటట్టు చూచిన దేవాడినని ముఖ్యమంత్రి జనసంఘం నిర్మాణపు సాధాన తీర్మానానికి సమాధానమిస్తూ అన్నారు

ఇది పైవేట్ వ్యవహారం కనుక, ప్రభుత్వం జోక్యతిథ్రదతలను గురించి మట్టుకేనా గత పరిహరించగలదనియన శ్రీయుతులు ఎ. సూర్యనారాయణ ఎ జగన్నాథరెడ్డి వి. రామారావు కు తెలియజేశారు.

పార్లమెంటరీ సంఘాల సంఘాల నుండి ప్రతిపక్షాల నిష్క్రమణ

న్యూఢిల్లీ, మార్చి 22 (యు ఎన్ ఐ)

వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన పార్లమెంటు సంఘాలనుండి ఉపసంహరించుకోవడానికి ప్రతిపక్షపార్టీలు నిర్ణయించుకున్నాయి.

స్థాయీ సంఘాలను ఏర్పాటుచేయాలనే తమ కోర్కెను ప్రభుత్వం అంగీకరించనందున, ప్రతిపక్షాల సంఘాలు తమ ప్రతినిధులను ఉపసంహరించుకోవాలని తమ ప్రతినిధులను ఆదేశించినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఆ ఒప్పందంలో అమెరికా సంయుక్తంగా పనిచేస్తున్న శ్రీమతి ఇందిరాగాంధీకి వారు లేఖలో తెలియచేశారు.

స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్య రంగా జనసంఘ్ నాయకుడు శ్రీ ఎ బి వాజపేయి డి ఎస్. కె నాయకుడు శ్రీ అంబజగన్, ఎస్ ఎస్. పి. నాయకుడు శ్రీ నరులిమాయె పి. ఎస్. పి నాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేది, మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇంద్రజిత్‌గుప్త, అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జ్యోతిర్మయి బాసు సంయుక్తంగా ప్రధానికి లేఖ వ్రాశారు.

రక్షణ వాణిజ్య, పారిశ్రామికాభివృద్ధి, నిర్మాణ కార్యక్రమాలు గృహవసతి ఈ శాఖలకు మంత్రిత్వశాఖలకు స్థాయీ సంఘాలను నియమించాలని మిగిలిన మంత్రిత్వశాఖల కాలూకు ప్రతిపక్షాల సంఘాలు నిర్వహణను మెరుగుపరచాలని ప్రతిపక్షాలు కోరాయి తమ కోర్కెను ప్రభుత్వ అంగీకరించకపోవడమేకాక ఈ సందర్భంలో పార్లమెంటు శాఖలకు ప్రభుత్వ అధికారులు అయినా ఇవ్వలేదని ప్రధానికి వారిచే లేఖలో ఫిర్యాదుచేశారు

నాచగిరి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

హైదరాబాద్, మార్చి 22

మెదక్ జిల్లా గజ్వేలు తాలూకా వాచవరం గుట్టలోని నాచగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ నెల 8నుండి 17 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి

బ్రహ్మోత్సవాల సందర్భంగా హరికథలు సంగీతకచ్చేరీలు కవి సమ్మేళనాలు నిర్వహిస్తారు.

టెలిఫోన్ సంభాషణలు రహస్యంగా వినడంపై నేడు రాజ్యసభలోచర్చ

న్యూఢిల్లీ, మార్చి 22 (యు ఎన్ ఐ)

టెలిఫోన్‌లో మాట్లాడుతున్నప్పుడు సంభాషణలు వినడంగురించి రాజ్యసభలో శనివారంనాడు చర్చ జరుగుతుంది

ఈ సమస్యపై చర్చజరగాలని తాము కోరినట్లు మితవాద కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ భూపేశ్ గుప్త నిన్న విలేకరుల సమావేశంలో తెలిపారు.

వైద్యులకు నిరసన

నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ తాలూకా వాచవరం గుట్టలోని నాచగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ నెల 8నుండి 17 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి

బ్రహ్మోత్సవాల సందర్భంగా హరికథలు సంగీతకచ్చేరీలు కవి సమ్మేళనాలు నిర్వహిస్తారు.

టెలిఫోన్ సంభాషణలు రహస్యంగా వినడంపై నేడు రాజ్యసభలోచర్చ

న్యూఢిల్లీ, మార్చి 22 (యు ఎన్ ఐ)

టెలిఫోన్‌లో మాట్లాడుతున్నప్పుడు సంభాషణలు వినడంగురించి రాజ్యసభలో శనివారంనాడు చర్చ జరుగుతుంది

ఈ సమస్యపై చర్చజరగాలని తాము కోరినట్లు మితవాద కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ భూపేశ్ గుప్త నిన్న విలేకరుల సమావేశంలో తెలిపారు.

ప్రజావాణి

ఆర్మూర్‌లో నీటి కొళాయిల ఆవశ్యకత

ఆర్మూర్

నిజామాబాద్ జిల్లాలో తాలూకా కేంద్రమైన ఆర్మూరులో నీటి కొళాయిలు లేనందువల్ల ప్రజలు, చాలా ఇబ్బంది పడుతున్నారు ఆర్మూర్‌లో చేదుడు బావులలో నీరు చాలాలోతున ఉన్నందువలన తోడుటకు చాలా కష్టమగుచున్నది. అందులో మంచినీళ్ల బావులు రెండుమాత్రమే కలవు బావులవద్ద నిరతోడుకునే విషయమై స్త్రీలు పోటాడుకోవడం జరుగుచున్నది. పట్టణవాసుల ఇబ్బందులను గమనించి నీటికొళాయిలను ఏర్పాటుచేయనిపోయ పక్షంలో అధికారులకు విజ్ఞప్తి

ఆర్. రామమోహన్

నిజామాబాద్

* * *

"ముసింజంగ్" బ్రిడ్జిని వెడల్పు చేయాలి

ఆర్యా

హైదరాబాద్ నగరంలో మూసీ నదిపై కాకుగు వంతెనలు కలవు. వానిలో "ముసిలంజగ్ బిడ్జ" ఒకటి దీనిపై మూర్యోదయ. కాకముందు మధ్యరాత్రి ప్రొద్దుగూకేవరకు వివిధ శకటాలు విశ్రాంతి లేకుండా నడుస్తూనే ఉంటాయి. ఈ బ్రిడ్జి వెడల్పు 20 అడుగులకు మించి యుండదు ఇది వాహనాలు బ్రిడ్జిలో కెళ్ళ వీలుకల్గిన దగుటచేత రాకపోళులు తరుచుగా నిలిచి పోవుచున్నవి. సాధ్యముగా ప్రభుత్వోద్యోగులకు, కార్మికులకు చాలాఇబ్బంది కల్గుచున్నది. బ్రిడ్జి పై నడకకు ఫుట్ పాత్ పై బిచ్చగాండ్రు పడుకుంటారు మరి ఎక్కువ.

కావున ప్రభుత్వాధికారులు ఈ విషయాలను దృష్టియందుంచుకొని త్వరలో బ్రిడ్జి వెడల్పుచేసి, బిచ్చగాండ్రు పడుకుండ తొలగించి ప్రజలకు సౌకర్యం చేకూర్చగలరని కోరుచున్నాను.

బూర్గుల రాజేశ్వర్

టి బాబురావ్

హైదరాబాద్

* * *

జంతుబలి నిషేధం

ఆర్యా!

ఈ నెల 26 మరి 28వ తేదీవరకు విశాఖపట్నం జిల్లా అనకాపల్లి, నర్సీపట్నం, యలమంచిలి, తిమునిపట్నం, కశింకోట తూర్పుగోదావరిజిల్లా తుని కాకినాడకోట మున్నగు గ్రామాలలోను మరి నెల 30వ తేదీన గుంటూరుజిల్లా ఆరేపల్లి ముప్పాళ్ళ గ్రామాలలోను గ్రామ దేవతల జాతరలు జరుగనున్నవి. అనందర్భంలో దూరదూర గ్రామాల నుండి వేలసంఖ్యలో దేవీభక్తులు జాతరలు జరుగు గ్రామాలకు వస్తారు. వారిలో అత్యధికులు కోళ్ళను మేకలను గొర్రెలను బండకుట్టి తీసుకు వచ్చి అమ్మవారి గుడిచుటూ తిప్పి గుడియెదుటనే బలి యిచ్చెదరు. 1951వ సంవత్సరం నుండి నరబలి నిషేధచట్టం ఆంధ్రప్రాంతమంతటా అమలులో యున్నప్పటికిని అమ్మవారి గుడి ఎదుటగాని జాటి ఆవరణలో ఎచ్చట నైనాగాని పశుబలులు జరగకుండా యుండుటకుగాను పోలీసు ఉద్యోగులు పరిధంగాయా పహారీచేయుటలేదని తెలుపుటకు మిగుల విచారిస్తున్నాను. వారు మనమ్మాన్నిగా కర్తవ్య నిర్వాహణ దృష్టితో వ్యవహరిస్తే చేటి జాగరిక జాయగంలో కూడా ప్రజాజాహుళ్యంలో వ్యాప్తమైయున్న యీ మూఢాచారములు నివారిస్తారు రూపు మాసి యుండెని. అమ్మవారి గుడి సమీపంలో పశుదేళ్ళతోనైనా జంతువులను వధించడం, మాంసం కత్తియుడటం, మాంసం అమ్మడం, వండటం వండటం యీ మున్నగు కృత్యములు ఆంధ్రప్రదేశ్ దేవాదాయధర్మాదాయచట్టం 1966 ప్రకారం నేరములు. గాన పై జాతరలలో ప

వివాహములకై ప్రత్యేకమైన సరుకు
బనారస్, కంచి, బెంగుళూరు
మదురై, వెంకటగిరి, గద్వాల
చీరెలు
ఆర్.ఆర్.గోపాల్
బట్టల వ్యాపారస్తులు
పత్తర్ గట్టి, హైదరాబాద్. (ఆ.పి)
ESTD: 1914 Phone: 41854

కాస్సెల్స్
చక్కని వాతావరణాన్ని కలిగిస్తుంది
...నని చేయడానికైనా లేదా నిశ్శబ్దంగానైనా
ప్రతి కాస్సెల్స్ ప్యాన్ కూడా ఎంతమాత్రం ధ్వని లేకుండా చక్కగా పనిచేస్తుంది.
కేవలం ఒక్క అయ్యే విద్యుత్తుతో తగినంత వేడిగా గాలిని సరఫరా చేస్తుంది కనుక చాలా అదాయకరమైనది.
జీవితపర్యంతం చక్కగా పనిచేస్తుంది.
సంవత్సరం పొడవునా హాయి కలిగించే వాతావరణాన్ని కలిగి వుండడానికి కాస్సెల్స్ కొనండి.
ప్రతి అవసరానికి సరిపోగల రకరకాల కాస్సెల్స్ ఫ్యాన్‌లు సంతృప్తి.
బిడిడ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్
బొంబాయి-18 TEL

Gown: Bodima — Bombay Dyeing.

అదనంగా, అదనపు ట్రెడ్ మైలేజి నిచ్చేది

డన్‌లప్ హైవే
డబుల్ డెక్ ట్రెడ్
కలిగిన
ట్రక్కు మరియు బస్సు టైరులు

1 ఎక్కువకాలం మన్నిక
2 వేడెక్కని నడక
DSC 4. TRL
డన్‌లప్ మీకు మార్గదర్శి!

517 మంది కెన్యాభారతీయులు బొంబాయి ఆగమనం

బొంబాయి మార్చి 23 (యు ఎన్ ఐ)

మొంబాసా నుండి 517మంది కెన్యా భారతీయులు ఎస్. ఎస్. శ్రీధన అనే నౌకలో నేడు ఇక్కడికి వచ్చారు. వీరితో ఎక్కువమందివద్ద బ్రిటిష్ పాస్‌పోర్టులు ఉన్నాయి. కెన్యా నుండి వచ్చిన భారతీయుల రెండవ బృందం ఇది.

మొదటి బృందం మార్చి 19వ తేదీ నాడు వచ్చినది అప్పుడు 54 మంది కెన్యా భారతీయులు వచ్చారు.

పదేళ్ల 2నవ తేదీనాడు సైట్ ఆఫ్ హర్యాబా నౌకలో మూడవబృందం, పదేళ్ల నాల్గవతేదీనాడు ఎస్. ఎస్. కరాంజియాతో నాలుగవ బృందం వస్తాయని అంచనా వేస్తున్నారు.

బ్రిటిష్ పాస్‌పోర్టుకల ఈభారతీయులందరికీ నైరోబీలోని భారతీయ రాయబార కార్యాలయం 90 రోజులపాటు ఈ దేశంలో ఉండటానికి వీలుగా వీసాలు ఇచ్చింది.

తమ భవిష్యత్తు గురించి వీరుచాలా అనిశ్చితంగా ఉన్నారు. 90 రోజులు ఈ దేశంలో గడిచిన తర్వాత ఏమవుతుందో వారికి తెలియదు.

నేడు వచ్చిన బృందంలో 76 సంవత్సరాల వృద్ధుడొకరు ఉన్నాడు. ఆయన యు ఎన్. ఐ విలేకరితో మాట్లాడుతూ "ఎవరూ తోడ్పడకున్నా భగవంతుడు మాకు తోడ్పడుతుంటాడు పోడు" అని అన్నాడు.

నేడు వచ్చిన కెన్యా భారతీయులలో అధిక సంఖ్యాకులు గుజరాత్ ప్రాంతం నుండి వెళ్ళినవారే. వారిలో చాలా మంది ఉద్యోగాలలో ఉన్నారు. సుమారు 20శాతం వ్యాపారం చేసుకుంటున్నారు వారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని బ్రిటిష్ పాస్‌పోర్టుకల కెన్యాభారతీయులను బ్రిటన్ రానివ్వటం బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరతారట.

ఇలా శాశ్వతంగా కెన్యా వదలివెళ్ళి వచ్చిన కెన్యా భారతీయులకు అక్షమిలంగుల వరకు తిరుగు వెళ్ళడానికి కెన్యా ప్రభుత్వం అనుమతించింది.

మంత్రుల పర్యటనలు

ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ ఆర్ రామలింగరాజు మార్చి 28వ తేదీన తిరుమలగిరి, వేద్రాది, జగ్గయ్యపేటలను సందర్శించి అదేరోజు రాత్రి రాజధానికి చేరుకుంటారు

• • •

కేంద్ర కమ్యూనికేషన్లు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ సహాయమంత్రి (శ్రీ) ఐ కె గుజ్రాల్ మార్చి 30వ తేదీన మధ్యాహ్నం విమానంలో ఢిల్లీ నుండి హైదరాబాదుకువచ్చి సాయంత్రం విమానంలో తిరిగి ఢిల్లీ వెళ్తారు నగరంలో ఆయన లేక్ వ్యూ అతిథిగృహంలో మకాం చేస్తారు

అధ్యక్ష ఎన్నికలలో పోటీ చేయడంలేదని రాక్‌ఫెలర్ ప్రకటన

న్యూయార్క్, మార్చి 22 (రాయిటర్)

అమెరికా అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వానికి తాను నిలబడడంలేదని న్యూయార్క్ గవర్నర్ నెల్సన్ రాక్‌ఫెల్లర్ నిన్న ప్రకటించారు.

అధ్యక్షపదవికి పోటీచేసే సంకల్పమే తనకు లేదని ఆయన స్పష్టంగా చెప్పారు.

జోర్డాన్ ఫిర్యాదుపై భద్రతామండలి సమావేశం

బహ్యాబ్యసమితి, మార్చి 21 (ఎ.ఎఫ్.పి)

ఇజ్రాయిల్‌పై జోర్డాన్ చేసిన ఫిర్యాదుపై చర్చించే నిమిత్తం నేడు భద్రతామండలి అత్యవసర సమావేశం జరుగుతున్నది.

మహేశ్‌యోగి ధ్యాన కేంద్రంలో రష్యన్లు

హృషీకేశ్, మార్చి 21 (యు. ఎన్ ఐ)

అమెరికన్లు ప్రవేశించిన చోటికి రష్యను రాకుండా ఉంటారా?

ఇక్కడ మహర్షి మహేశ్ యోగి ధ్యాన కేంద్రానికి ఇద్దరు రష్యన్లు ఒక తూర్పు జర్మనీ కమ్యూనిస్టు కూడ వచ్చారు ఒక రాత్రి వారికక్కడిగడిపి మర్నాడు వెళ్ళిపోయారు.

కమ్యూనిజానికి ధ్యానానికి పొంతన ఎలా కుదురుతుందని ప్రశ్నించగా మహర్షి ధ్యానంవల్ల మానవునిలో అంతర్గతంగా ఉన్నశక్తి పెరిగి అదికోట్ల తికి దోహదం చేకూరుతుందన్న నమ్మకం వారికి కుదిరినదని చెప్పారు. ధ్యానం చేయడానికి భగవంతుడు ఉన్నాడని నమ్మవలసిన అవసరంలేదు అని ఆయన అన్నారు

అయితే రష్యన్లు అమెరికా గూఢచారుల ఉనికిని కనిపెట్టడానికే వచ్చారని పోలీసు వర్గాలలో ఒక వదంతి ఉన్నది.

మంత్రి చెంచురామానాయుడుకు సభలో స్పీకర్ మందలింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22

మంత్రి శ్రీచెంచురామానాయుడుకు నేడు అసెంబ్లీలో స్పీకరు శ్రీ బి. వి. మల్లారెడ్డి మందలించారు. ఆ మంత్రి శాఖ జాబూకు ప్రశ్నలు వచ్చినప్పుడు సమాధాన మివ్వడానికి ఆయన సభలో లేరు.

ప్రశ్నోత్తరాల సమయం అయిపోయినతర్వాత మంత్రి కనిపించగా స్పీకర్ ప్రశ్నలసమయానికి సమయ్యారని ప్రశ్నించి వాటి సమాధానాలను సభపట్ల పై ఉంచాలని ఆదేశించారు.

అనివార్య పరిస్థితులలో తప్ప తమ శాఖ జాబూకు ప్రశ్నలకు సమాధాన మివ్వడానికి మంత్రి సభలో హాజరై ఉండాలని స్పీకర్ అన్నారు.

చూపులందు మంచిది
నడచుటకు మంచిది
మన్నుటలో మంచిది

B.S.C.
Quality Shoes
ఉత్పత్తి చేయువారు:
బాటా మా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

రెవిన్యూమంత్రితో లచ్చన్న వాగ్వాదం

బలవంతంగా శిస్తువసూలు చేయడానికి ఉత్తర్వు ఇచ్చారనే ఆరోపణపై వి.బి. రాజు ఖండన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22

అదనపు శిస్తు చట్టం క్రింద, ఏదేనమైనా సరే శిస్తువసూలు చేయవలసిందిగా కాను పోటీమాటగా రెవిన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు తనపై ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న చేసిన ఆరోపణను మంత్రి శ్రీ వి. బి. రాజు నేడుఅసెంబ్లీలో తీవ్రంగా ఖండించారు.

శ్రీ లచ్చన్న ఆరోపణ వివరాలే, సాధారణంగా చిరునవ్వుతో సమాధానాలు చెప్పే శ్రీ వి. బి. రాజు ముఖకవళికలు మారిపోయాయి. ఉద్రేకపూరితస్వరంతో ఆరోపణను రుజువు చెయ్యాలనైనా చెయ్యాలి. లేకపోతే ఉపసంహరించుకోవాలని శ్రీ రాజు శ్రీ లచ్చన్నను సవాలు చేసారు.

"బలవంతంగానైనా కానీ, లేక మరే అక్రమ పద్ధతిలోనైనా శిస్తువసూలుచేయితీరాలని అధికారులను ఆదేశించే నిర్వచనికి ప్రభుత్వం దిగజారదు. ప్రతిపక్ష నాయకుడు ఆరోపణను రుజువు చెయ్యనైనా చెయ్యాలి. లేకపోతే ఉపసంహరించుకోవాలి" అనిఆయన అన్నారు.

సంబ్యాల శాసిల్దారుకు అట్టి ఉత్తర్వులు ఇచ్చినదీ లేనిదీ విచారణజరిపి తేల్చాలని కోరిన శ్రీ లచ్చన్న తన ఆరోపణను ఉపసంహరించుకోవడానికి నిరాకరించారు. తన ఆరోపణను రుజువు చేయగలనని మాటమీద నెనక్కి పోయేది లేదని ఆయన అన్నారు.

అట్టి ఉత్తర్వులు ఇవ్వలేదని తిరుపతిలో వెంకటేశ్వర స్వామి ముందు మంత్రి ప్రమాణంచేసి చెప్పాలని శ్రీ లచ్చన్న మంత్రిని కోరారు. విగ్రహాల ముందు నిలబడి ప్రమాణాలు చేసే అలవాటు తనకు లేదని శాసనాల చేసభవారిఎదుట ప్రమాణం చేసిచెప్పగలనని శ్రీరాజు జవాబుచెప్పారు "సవాలును ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నాను ఇతర ప్రతిపక్షాలవారు దీనిని కూడా ఒక ప్రచారాయుధంగా ఉపయోగించుకొనకుండా ఉండాలి" అని ఆయన అన్నారు

రాష్ట్రప్రతిపక్షాల మంత్రులు, ప్రధాన కార్యదర్శిగా సిబ్బంది ఖర్చులకు సంబంధించిన విద్యుల పై అంశములందు చర్చను రేపుతూ భూమిశిస్తు వసూలు కాగా రెవెన్యూ అధికారులు అనుసరిస్తున్న బలాత్కార నిర్వహణాలను మానించకపోతే రెవెన్యూ మంత్రికి కూడా రావణాసురునికిపట్టినగతి పట్టగలదని శ్రీ లచ్చన్న అన్నారు.

మైనర్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయడానికి డబ్బు లేదన్న కారణం హాస్యాస్పదమని శ్రీలచ్చన్న అన్నారు అవసరమైతే అట్టి పథకాలను పూర్తి చేయడానికి ప్రజల నుండి డబ్బు తీసుకొనవచ్చునని ఆయన సూచించారు అశ్వాశక పోవడంవల్ల ప్రణాళికలు విఫలమౌతున్నవని ఆయన విమర్శించారు

రాజ్యపర ఎన్నికలలో మంత్రులు తమ అభ్యర్థులకోసం ప్రతిపక్షాలవారి వోట్లు అడుక్కుతున్నారని శ్రీ లచ్చన్న ఆరోపించారు

హరిజన సంక్షేమ పథకాలకు సంబంధించిన వ్యవహారాలను జిల్లాపరిషత్తులకు బదులు కలెక్టరే నిర్వహించాలని శ్రీ వేముల కర్ణయ్య (కాం) సూచించారు హరిజన గిరిజన హాస్టళ్లకు సహాయం పెంచాలని కూడా ఆయన కోరారు.

వివిధ వర్గాలమధ్య అంతరాలు తొలగించడానికి సత్వరకృషి జరగాలని శ్రీ కె వి వెంకటరెడ్డి (కాం) సూచించారు రాయలసీమలో కరవు నివారణకు శాశ్వత చర్యలు గైకొనాలన్నారు.

రాయలసీమలో అనావృష్టి పరిస్థితుల నివారించడానికి శాశ్వతప్రాయపథకాలపై చర్యలు గైకొనాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. సుబ్బయ్య కోరారు.

గత సంవత్సర కాలంగా ఒక మంత్రికూడా తన జిల్లాను సందర్శించలేదని శ్రీ పోతుల గున్నయ్య విమర్శించారు.

బంజరు భూములను సత్వరంగా పంపిణీ చేయాలని శ్రీ డి అంజయ్య (కాం) కోరారు

హరిజన హాస్టళ్లను సక్రమంగా నిర్వహించడంలేదని శ్రీ ఆర్. సత్యనారాయణ రాజు (సి. పి ఎం) విమర్శించారు.

తక్కువమంది హరిజనులు క్రైస్తవ మతం పుచ్చుకోవడానికి కారణం తమ ఆర్థిక దుస్థితి సవర్తుల ధోరణులేనని శ్రీ వాడపల్లి (కాం) అన్నారు.

పెద పెద్ద యోగ్యతలు, అర్హతలు కలిగిన హరిజనులను ప్రభుత్వం సక్రమంగా వినియోగించుకోవడంలేదని శ్రీ టి సి. మరియన్న (కాం) అన్నారు.

శ్రీయుతులు కె. సాంతయ్య (కాం) వి రామారావు (జనసంఘం), డి వెంకటేశం (పి.డి.పి) కూడా చర్చలో పాల్గొన్నారు.

బోంబే డైయింగ్
బట్టల ధరలో 20% తగ్గింపు
15 వ మార్చి నుండి 10 వ ఏప్రిల్ వరకు

• గృహాలంకరణ బట్టలు: ఆధునికమైన డిజైనులుగల సటీను మరియు చక్కని నేత డిజైనులుగల బట్టలు ఇవి చక్కగా అమరుతాయి మరియు ప్రపంచ ప్రఖ్యాతిగాంచినవి.
• దుప్పట్లు: నాణ్యమైన దుప్పటి మరియు గరేబు సెట్లు. అతి మెత్తని నూలుబట్టల మీద శీతాకోకచిలుకల అందమైన డిజైనులవి.
• తువ్వాళ్లు మరియు టేబుల్ గుడ్డలు: సొగసైన చారలు, ఏక రంగులు మరియు అర్ధరకముల డిజైనులలో నీటిని బాగుగా ఒత్తే, మెత్తని తువాళ్లు. మంచి నేతలలో టేబుల్ గుడ్డలు, చేతి తువ్వాళ్లు కూడా ఉన్నాయి.
• సూటింగులు, షర్టింగులు: పెర్మనెంట్ మరియు మొదలయినవని పెరీన్-కాటన్ సూటింగులు. చెక్కలలో, చారలలో ఆక్స్‌ఫర్డ్ షర్టింగులు. ఇంకా, పెర్మనెంట్ చేయబడిన ఎన్నో రకములు.
• స్త్రీల దుస్తులకు: సుందరమైన డిజైనులుగల పెర్మనెంట్, పెర్మనెంట్ పాప్లినులు. ఇంకా, ఎన్నో ఆకర్షణీయమైన రంగులలో క్రేప్స్ మరియు శేడ్ మెంట్స్.
బేరపు ధరలలోవున్న రకరకాల బట్టల నుండి మీకు నచ్చిన వాటిని ఎంచుకోండి!
